
ఆ రోజు రంగారావు గారింట్లో చాలా సందడిగావుంది. పిల్లా పెద్దా అందరూ సామాన్లు సర్దమన్నారు. ఇల్లంతా చాలా కోలాహలంగా వుంది. విషయమేంటంటే -వాళ్లంతా వాళ్ళ మామగారి - అంటే రంగారావు గారి భార్య మీనాక్షి అన్నగారి కూతురు పెళ్లికి తరలి వెళ్తున్నారు. రంగారావు గారింతలో హడావిడిగా వచ్చారు. ''ఏంటి మీరింకా తయార వలేదా? అవతల బస్సుకి వేళవుతూంది-''

''ఇదిగో నండీ అయిపోయింది, వస్తున్నాం-'' అంది మీనాక్షి. అందరూ సామానులు ఆటో కెక్కించి, బస్సు స్టేషన్‌కి చేరుకున్నారు. మగ పెళ్లి వారు కూడా ఆ బస్సే ఎక్కారు. దాంతో-బస్సు కబుర్లతో, కాలక్షేపాలతో, హాస్య పరాచికాలతో హోరెత్తుతూంది. కాస్సేపు పోయాక, పిల్లలంతా 'అంత్యాక్షరి'తో బిజీ అయితే, కొంతమంది పెద్దలు 'చతు ర్ముఖ పారాయణం'తో దగ్గరయ్యారు.

భువనకిదంతా చూడడానికి చాలా సరదాగా వుంది. ఏవో తెలియని ఊహలు మొలకలెత్తుతున్నాయి. భువన రంగారావు గారి రెండో కూతురు. తొమ్మిదో తరగతి చదువుతూంది. క్లాసులో ఫస్టు; చురుకు దనం, తెలివి తేటలు కూడా ఎక్కువే. 'తను మామ గారింట్లో ఎవర్నీ ఇప్పటి వరకూ చూసిందిలేదు. తనేంటి? ఆ మాటకొస్తే తమ పిల్లలె వరూ వాళ్లెవరినీ ఇదివరకూ చూడలేదు. అక్కడ ఎలా గడుపుతామో-' ఈ విధంగా తలపులతో గడుపుతోంది.




# భువనవిజయం

## అత్తివిల్లి బాలసుబ్రహ్మణ్యం

బస్సు అడవి మార్గంలో వెళ్తోంది. చెట్లూ, చేమలూ, టెలిగ్రాఫ్ స్థంబాలూ - అన్నిటినీ వెనకకి నెట్టుకుంటూ - దూసుకు పోతూంది బస్సు. కొన్ని చోట్ల చేమ చింతకాయలు చెట్లకి బరువుగా వేలాడు తూండడం చూసి, 'ఇక్కడ బస్సు ఆగితే, ఈ కాయలు కొన్ని కోసుకుని వుందునే' అనుకుంది భువన.

సరిగ్గా 8 గంటలకు బస్సు భువన వాళ్ల మామ య్యగారి ఊరు చేరింది. మగ పెళ్లివారితో సహా రంగారావుగారి కుటుంబమంతా బస్సు దిగి, ఆటో లలో పెళ్లివారింటికి చేరుకున్నారు. అక్కడంతా చాలా హడావిడిగా, సందడిగా, గోలగోలగావుంది. అప్పటికే చాలామంది చుట్టాలు వచ్చారు.

భువనా వాళ్లకి కూడా ఒక గది ఇచ్చారు. సామా న్లన్నీ అందులో వుంచి, అంతా స్నానపానాదులు ముగించి, భోజనాలు పూర్తిచేసి, అక్కడికి తిరిగి చేరుకున్నారు. పెళ్లి కబుర్లు, ఇవ్వబోయే గిఫ్ట్‌ల గురించి మాట్లాడుకుంటున్నారు.



## కథ

ఇంతలో, ''భోజనాలు చేశారండీ?'' అంటూ ఒక అబ్బాయి చొరవగా లోపలికి వచ్చారు. భువన, అక్క రేష్మి, చెల్లి రమ్య అంతా ''ఈ అబ్బాయి ఎవరా?'' అని అతనికేసి ఆశ్చర్యంగా చూస్తున్నారు.

''నువ్వు నారాయణశర్మ కొడుకువి కదూ?'' అడిగారు రంగారావు గారు.

''అవునండీ-''

''ఏం చదువుతున్నావు, బాబూ!'' అడిగింది మీనాక్షి.

''ఇంటర్ సెకండియర్-'' అంటూ ఆ అబ్బాయి స్వతంత్రంగా వాళ్ల మధ్య కూర్చుని, కబుర్లాడడం మొదలెటాడు.

''నా పేరు సిద్ధాంత్! మీ పేర్లు చెప్పండి-'' అంటూ అథారిటేటివ్‌గా అందర్నీ పలకరిస్తూ, చేరువయ్యాడు. చూస్తుండగానే పిల్లలంతా కలిసిపోయి, సరదాగా కబుర్లు చెప్పుకోవడం మొదలెట్టారు.

ఆలోగా మేనమామ కొడుకు కమలాకర్ క్యారం బోర్డుతో వచ్చాడు, ''రండర్రా ఆడదాం-'' అంటూ అందరూ క్యారం బోర్డు దగ్గరికి చేరారు.

సిద్ధాంత్, భువన ఒక ప్రక్క, రేష్మి, కమలాకర్ ఇంకో ప్రక్క ఆడడం మొదలెట్టారు. భువనికి అంతగా టచ్ లేదా గేమ్‌లో. కాయిన్స్ గురిగా వెయ్యి లేక పోతోంది. సిద్ధాంత రకరకాలుగా సలహాలిస్తూ, ఆమెకి కొట్టడం నేర్పడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు.

కాయిన్స్ వేయలేక భువన చిన్నబుచ్చు కోవడం చూసి, ''పోనీ, అటొచ్చి నీవంతు నేనాడనా?'' ప్రపోజ్ చేశాడు సిద్ధాంత్.

''నోనో! హెల్పింగ్ బిజినెస్ కుదరదు-'' అన్నాడు కమలాకర్.

''వద్దులే! నువ్వొచ్చి కొడితే, నా కెలా ఆట వచ్చేది!'' భువన సున్నితంగా తిరస్కరించింది.

కొంత సేపటికి మేనమామ కూతురు సోమల వచ్చి, ''ఇక ఆపండర్రా ఆట! రేపు ఉదయాన్నే తోటలో దిగుతాం. వేగంగా లేవాల్సివుంటుంది-'' అనడంతో అంతా ఆ రోజుకి ఆటలకి ఫుల్‌స్టాప్ పెట్టారు.

మర్నాడు తెల్లవారింది. భువన, రేష్మి, రమ్య మామయ్య గారి పిల్లలు కమలాకర్, సోమలతో కలిసి

సరదాగా మాట్లాడుకుంటూ, గంటలు నిమిషాల్లో గడిపేస్తున్నారు. 8 గంటలయింది. తోటలో దిగడానికి సరంజామా అంతా సిద్ధమయింది. మంగళ వాయిద్యాలు మ్రోగడం మొదలెట్టాయి.

'ఆ అబ్బాయి ఇంకా కనబడడేం చెప్మా! రాత్రంతా ఇక్కడే వున్నాడే!' అనుకుంటూంది భువన. అలోగా ''పదండి! పదండి!'' అంటూ వాళ్లని కలిశాడు సిద్ధాంత్.

భువన వెంటే కబుర్లు చెప్తూ తిరగసాగాడు. తను కొంచెం మొహమాటస్తురాలని గ్రహించి, తనే భువనకి కావల్సినవి ఇప్పిస్తూ - వెంటే వున్నాడు. భువన వాళ్ల కుటుంబానికి సిద్ధాంత్‌తో పరిచయం, చనువూ బాగా పెరిగాయి.

తోటలో దిగడం అయినాక అందరూ వచ్చి, పెళ్లి మండపం దగ్గరికి చేరారు. బ్యాండు వాయిద్యాలు పెద్ద పెట్టున మ్రోగుతున్నాయి. పురోహితులు మంత్రాలు బిగ్గరగా చదువుతున్నారు. పెద్దల హాస్యోక్తులతో, పరాచికాలతో, పిల్లల కేరింతలతో, పడుచుపిల్లల కొంటె చూపులతో, ముత్తయిదువుల పట్టుచీరల మెరుపులతో పెళ్లి దగ్గర బాగా సందడిగా వుంది.

చివరగా, పెళ్లికొడుకు, పెళ్లికూతురికి మాంగల్య ధారణ చేస్తూండగా - తన ప్రక్కనే నిలుచున్న సిద్ధాంత్‌ని చూడగానే, ఏవో తెలియని ఊహలు కదలాడాయి చిన్నారి భావన మదిలో. సిద్ధాంత్ తన ప్రక్కనుంటే ఏదో సెక్యూర్డ్‌గా ఫీలయింది ఆమె.

అంతా భోజనాలకి కూర్చున్నారు. పిల్లలంతా సావిట్లో కూర్చున్నారు.

''నాకు బూరెలు, అరిసెలు కావాలి-'' అన్నాడు కమలాకర్.

''నాకు అట్లు, పొంగళీ'' అంది భువన, తనూ వాళ్లతో బాటు సరదాగా.

''నాకేమో ఉప్మా , పెసరట్-'' సిద్ధాంత్.

''లడ్లు, జిలేబి, మైసూర్‌పాక్-'' రేష్మీ.

''నాకు పూరీ, రవ్వట్లూ-'' అంటోంది సోమల.

''నాకుమటుకు బూందీ, రసగుల్లా, గులాబీ జామ్ చాలు-'' నంటోంది రమ్య.

''ఏమర్రా, అలా గోల చేస్తున్నారు? లేనివన్నీ తెమ్మంటే - ఎక్కడ్నుంచి తెస్తాం, వడ్డించే వాళ్లు? భూమ్మీద వున్నవన్నీ అడుగుతున్నారు, బాబూ వీళ్లు! ఈ పిల్లలికి వడ్డించడం చాలా కష్టం, మహాప్రభూ!'' విసుక్కుంది మేనత్త మహాలక్ష్మమ్మ.

''పోనీ లేవోయ్! పిల్లలు - ఇప్పుడు కాకపోతే ఎప్పుడు అల్లరి చేస్తారు? చాలా కాలం తర్వాత అందరూ కలిశారు కూడానూ-'' మురిపెంగా వాళ్లని చూస్తూ, ఆవిడని మందలించారు మేనమామ సన్యాసయ్యగారు.

''అయితే - బావగారు చిన్నప్పుడు బాగానే అల్లరి చేసుంటారు ఈ లెఖ్ఖన-'' అన్నారు రంగారావుగారు.

''మా అన్నయ్యనా! ఇంకానయం నోటంట మాటే పెగిలేదికాదు. ఇంట్లో ఎక్కడ వుండేవాడో ఎవరికీ తెలిసేది కాదు. అంత సైలెంట్ వాడు-'' అన్నగార్ని వెనకేసుకొచ్చింది మీనాక్షి.

మొత్తానికెలాగయితేనేం, భోజనాల తంతు ముగిసింది.

ఆ రోజు పూర్తయ్యేసరికి సిద్ధాంత్, రంగారావు గారి కుటుంబానికి బాగా దగ్గరయ్యాడు. వాళ్లకన్ని వస్తువులూ తెచ్చిపెట్టడం, కబుర్లు చెప్పడం, పిల్లలతో ఆటలాడడం, చదువుకునేందుకు పుస్తకాలు తెచ్చివ్వడం, చుట్టు ప్రక్కలున్న ప్రదేశాలకి వాళ్లని తిప్పడం - ఇలా వాళ్లతో మమేకమే అయినాడు.

ఇక, భువన ఎటు వెళితే - అటు వెళ్లడం, ఆమె కావాలనుకునే వన్నీ క్షణాల్లో తెచ్చి ఇవ్వడం - అతనిని చూస్తుంటే ఏదో తెలియని అనుభూతి కలగసాగింది చిన్నారి భువనకి. ఆ పన్నెండేళ్ల వయస్సులోనే, ఆమెని, అతని స్నేహం ఆప్యాయతా, కలుపుగోలుదనం - బాగా ఆకర్షించాయి. ఇద్దరూ కలిసి ఎన్నో విషయాలు - వాళ్ల చదువుగురించి, సినిమాల గురించి, పుస్తకాల గురించి వాళ్లుండే ఊళ్ల గురించీ - తెగ మాట్లాడుకున్నారు. ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకునేవారు; హాస్యాలు చేసుకునేవారు; దెబ్బలాడుకునే వాళ్లు - అయితే, అంతలోనే కలిసి పోయేవాళ్లు.

ఆరోజు - భువన, మిగతా ఆడపిల్లలతో చింతపిక్కలాడుతూంది. అక్కడే కుర్చీలో కూర్చున్న సిద్ధాంత్, మరో బంధువుల అబ్బాయితో తనకేసే చూస్తూ, ఏదో మాట్లాడుతుండడము గమనించింది.

''ఏమిటి, సిద్ధాంత్! నా మీద ఏవో పితూరీలు చెప్తున్నట్టున్నావే?'' అంది భువన.

''ఏం లేదు-'' అన్నాడు సిద్ధాంత్.

''వుంది! వుంది! ఏదైన పనిమీద మీ ఊరు వస్తే, 'మీ ఇంట్లో బస చెయ్యవచ్చా?'' అని అడుగుతున్నాడు-'' అన్నాడా బంధువులబ్బాయి, భువన కేసి చూస్తూ.

''తప్పకుండా, రా! సిద్ధాంత్! అసలు నువ్వు మా ఊరు వచ్చి, మా ఇంటికి రాకపోతే - నా మీద ఒట్టే!'' అన్నది భువన.

మూడోరోజు, అప్పగింతలూ అవీ అయినాక, రంగారావుగారి కుటుంబం, మగపెళ్లి వాళ్లూ బస్సులు ఎక్కారు.

వాళ్లని సాగనంపడానికి వచ్చాడు సిద్ధాంత్.

''మా ఊరు నువ్వు తప్పకుండా రావాలి, సిద్ధాంత్!'' అంది భువన. ఆమె ముఖం చిన్నబోయింది.

''అలాగే, భువనా! బై!'' టాటా చెప్పాడు సిద్ధాంత్.

బస్సు కదిలింది. కొంత దూరం వెంబడించి, వెనుదిరిగాడు సిద్ధాంత్. అతనికి కూడా ఏమీ బాగాలేదు. ఏదో వెలితిగా, పోగొట్టుకున్నట్టుగా వుంది.

భువన కయితే మనస్సంతా ఏదోలా అయిపోయింది. తన నవ్వులూ, కోపతాపాలూ, ముఖావాలూ, అలకలూ, అల్లర్లూ, జగడాలూ - అన్న ఆ ఊర్లో వదిలేసి వస్తున్నట్టు వుందామెకి. అంతా శూన్యంలా అనిపిస్తుంది.

సిద్ధాంత్ చలాకీతనం, కలుపుగోరుతనం - ఆమెను అమితంగా ఆకర్షించాయి. చాలా రోజుల దాకా ఆ చిన్న మదిలో అతడే రాజ్యమేలాడు. ''ఆ వూరు వస్తే, తమ ఇంటి కొస్తాడేమో-'' అనుకుని ఎదురు చేసేది. ''ఆc, ఎందుకొస్తాడులే! ఎప్పుడో మరచి పోయివుంటాడు''అని స్పృహ చెందేది. అలా రోజులు గడుస్తున్నాయి.

***

రెండు సంవత్సరాలు గడిచాయి. ఇప్పుడు భువన పద్నాలుగేళ్ల అందాలబాల. అమాయకమ్మైన ముఖం, రెపరెపలాడే పెద్ద కళ్లు, వయస్సు తెచ్చిన పసిమితో మిసమిసలాడే శరీరం - యవ్వనారంభంతో కొత్త అందాల సంతరింపుతో - ఇట్టే ఆకర్షించారు. ఆమె తనువు చూపరులను కట్టి పడేస్తోంది. ఆమె మనస్సు మటుకు నవనీతం. ఎవరికే కష్టం వచ్చినా ఓర్చుకోలేదు, తన చేతనైన సాయం చేసే వరకు వూరుకునే పిల్లకాదు.

అప్పుడే మేనమామ సన్యాసయ్యగారి రెండో కూతురు సోమల పెళ్లి శుభలేఖలు వచ్చాయి. పెద్దకూతురు వాళ్లూ వైజాగ్ నుండి భువన వాళ్లింటికొచ్చారు. అప్పుడే - అనుకోకుండా సిద్ధాంత్ వాళ్లూ వచ్చారు. అంతా కలిసి, సోమల పెళ్లికి తరలి వెళ్లాలని ప్లాన్.



## బాండ్ 'క్వాంటమ్ ఆఫ్ సొలేస్' ఓకే!

**జే**మ్స్‌బాండ్ సీక్వెల్‌లో వచ్చిన 'క్వాంటమ్ ఆఫ్ సొలేస్' 70.4 మిలియన్ డాలర్ల(315కోట్లు)తో వారాంతపు రికార్డ్ కలెక్షన్లతో బాక్సాఫీస్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రంతో డేనియల్ క్రైయిగ్ రెండోసారి వరుసగా బాండ్ పాత్ర పోషించాడు. అంతకుముందు వచ్చిన 'కేసినో రాయల్' (2006)లోనూ క్రైయిగ్ హీరో. ఈ సినిమా సాధించిన తొలి వారం కలెక్షన్ల కంటే 30 మిలియన్ డాలర్లు (135కోట్లు) ఎక్కువగా ప్రస్తుత చిత్రం సాధించింది. బాండ్ సిరీస్‌లో 2002లో వచ్చిన డై అనదర్ డే' వసూళ్లు 47మిలియన్ డాలర్లు(190కోట్లు). ఆ చిత్రంలో పీర్స్ బ్రోస్నన్ హీరోగా నటించాడు. ఈ వసూళ్లు చూసి చివరిసారి పెదవి విరిచేసిన విమర్శకుల నోళ్లకు ఇప్పుడు తాళాలు పడ్డాయట. చిన్నస్థాయి సినిమాలకు పనికొచ్చే స్టేజీ నటుడు అని కూడా క్రైయిగ్‌ను విమర్శించిన వాళ్లు ఉన్నారు. క్వాంటమ్ ఆఫ్ సొలేస్ తర్వాత కలెక్షన్ల పరంగా బెటర్ చిత్రాలు 'మడగాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా' (36.1 మిలియన్ డాలర్లు), 'రోల్ మోడల్స్'(11.7మిలియన్ డాలర్లు), 'హైస్కూల్ మ్యూజికల్ 3' (5.9మిలియన్‌డాలర్లు), 'ఛేంజలింగ్' (4.2మలియన్ డాలర్లు).

# విడిపోతున్న సక్సస్‌ఫుల్ జంట

2001 నుంచి సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌గా కొనసాగుతున్న గౌతమ్ మీనన్, హారిస్ జైరాజ్‌లు విడిపోనున్నారు. వీరిరువురి సారథ్యంలో ఇటీవల తెలుగులో విడుదలైన 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చిపెట్టిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం సంగీతం విషయంలోనే ఇద్దరికీ విభేదాలు తలెత్తి, చివరికి విడిపోయేదాకా తెచ్చుకున్నారు. ఈ చిత్రానికి ముందు తమిళంలో చాలా చిత్రాలకు కలిసి పని చేశారు. అవన్నీ కోలీవుడ్ సంచలనాలే! వెంకీ హీరోగా వచ్చిన 'ఘర్షణ' కమర్షియల్‌గా ఫ్లాప్ అయినా దర్శకునిగా గౌతమ్ మీనన్ టేకింగ్, సంగీతజ్ఞుడిగా హారిస్ జైరాజ్ తెలుగు జనాలకు బాగా దగ్గరయ్యారు. అదే కాంబినేషన్‌లో కమల్‌హాసన్ హీరోగా నటించిన 'రాఘవన్' కూడా తెలుగులో బాగానే ఆడింది. తాము విడిపోనున్న వ్యవహారాన్ని హ్యారిస్ జైరాజే స్వయంగా ఓ వెబ్‌సైట్ ద్వారా మీడియాకి, ఫ్యాన్స్‌కి వెల్లడించారు.



మామయ్య కూతుర్ని పలకరించడానికని వచ్చిన భువన, సిద్ధాంత్‌ని అక్కడ చూసి దిగ్భ్రమ చెందింది. సిద్ధాంత్ బాగా మారాడు. బాగా పొడుగయ్యాడు. ప్యాంటూ, టీషర్టుతో –నిగనిగలాడే ఉంగరాల క్రాప్, పచ్చ, మేనిచ్ఛాయతో, ముద్దులొలికే ముఖంలా చూడ ముచ్చటగా ఉన్నాడు.

''అబ్బ! ఎంత మార్పు వచ్చింది – సిద్ధాంత్‌లో! ఎంత బాగున్నాడో–'' భువన మనస్సులో ఏవో భావనలు.

అయితే, ఈసారి తను పెళ్లికి వెళ్లలేదు. తన పరీక్షలు 2,3 రోజుల్లో వున్నాయి.

రంగారావు గారి కుటుంబమంతా పెళ్లికి వెళ్లగా, భువన శ్రద్ధగా చదువుకుంటూంది. పెళ్లైనాక తిరిగొచ్చిన వాళ్లు పెళ్లిసంగతులు భువనికి వివరంగా పూసగుచ్చినట్లు చెప్పారు.

భువన, సిద్ధాంత్ విషయాలు అడగాలనుకుని, అక్క, చెల్లెలు ఏమనుకుంటారో అని అడగలేక పోయింది.

అయితే, చెల్లెలు రమ్య – ''అక్కా! మేమంతా అక్కడి పిక్నిక్‌కి వెళ్లాం. అక్కడ వాతావరణం, సీనరీస్ ఎంత బాగున్నాయనుకున్నావ్! ఆ పిక్నిక్‌లో సిద్ధాంత్ ఎంత అల్లరి చేశాడనుకున్నావ్!'' అంటూ, వివరాలు చెప్పసాగింది.

అన్నీ విన్న భువన, 'తనుకూడా వాళ్లతో కలిసి, పెళ్లికి వెళ్లుంటే ఎంత బాగుండునో–' అనుకుని, నిట్టూర్చి ఊరుకుంది. ఆ రాత్రి సరిగ్గా నిద్రపోలేదు భువన.

***

కాలం పరిగెడుతోంది. భువన డిగ్రీ పూర్తి చేసింది. ఆ ఊళ్లోనే వున్న ఒక స్కూల్లో ఆమెకి టీచరు ఉద్యోగం వచ్చింది. కాల క్షేపంగా కొన్నాళ్లు చెయ్యమన్నారు రంగారావుగారు.

రోజూ బడికెళ్లి భావి భారత పౌరులకు పాఠాలు చెప్తుంది భువన. అయితే, ఆమె మనోపథం నుండి, సిద్ధాంత్ రూపం కనుమరుగవలేదు. ఏ పని చేసినా, ఎక్కడా వున్నా – సిద్ధాంత్ గుర్తొచ్చాదంటే ఆమె మనసంతా తీయని ఊహలతో నిండి పోతుంది. శరీరం పులకరిస్తుంది. ఆశలు చిగురిస్తాయి. కలలు మొదలవుతాయి.

''దీన్నే ప్రేమంటారా!'' ప్రశ్నించుకుంది. ఆత్మావలోకన చేసుకుంది. ఊహలోకాల్లో – తనకూ, ''సిద్ధాంత్‌కూ పెళ్లైనట్టూ తలచుకుని మురిసిపోయేది. అంతలోనే, తన ఊహలకు, అభిప్రాయాలకు సిగ్గు పడేది. తన ఆలోచనలను ఎవరితో పంచుకోవాలో ఆమెకి తెలిసేది కాదు.

***

అప్పుడే పోస్ట్‌లో వచ్చిన కవరు చించి, ఉత్తరం చదువుతూ భువన ఉలిక్కిపడింది. అందులో ఇలా వుంది.

**కుమారి భువనగారు!**

ముందుగా నా ఈ సాహసానికి మన్నించండి కోపం తెచ్చుకోకుండా నిదానంగా చదవండి. మిమ్మల్ని మొదటిసారి చూసినప్పుడే నన్ను ఆకట్టుకున్నారు. ఇన్నాళ్ల నా ఏకాకి జీవితం మీ కోసమే ననిపించింది. సాధారణంగా ఎవర్నీ నచ్చని, ఆడవాళ్లంటే పెద్దగా ఆసక్తి చూపని నాలో మీరు ఆశలు రేపేరు. ఇన్ని మాటలెందుకు? నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను, మనస్ఫూర్తిగా, త్రికరణశుద్ధిగా మిమ్మల్ని పెళ్లి చేసుకోవాలని ఆశ పడుతున్నాను. ఒకవేళ, మీరు నన్ను కాదంటే – ఎలా బ్రతకాలో తెలియడం లేదు. ఏ సంగతీ తెలియజేస్తారని ఆశిస్తూ–

సీతాకాంత్.

సీతాకాంత్, భువన చేస్తున్న స్కూళ్లోనే మరో టీచర్. మనిషి అందగాడే – ఇరవై ఎనిమిదేళ్లుంటాయ్. ఎప్పుడూ తెల్లటి దుస్తులే ధరిస్తుంటాడు. మల్లెపువ్వులా తెల్లగా, స్వచ్ఛంగా వుంటాడు. మనిషిలో నెగెటివ్ లక్షణాలేవీ లేవు.

కాని, తన పరిస్థితి వేరు. తను ఎప్పట్నుంచో సిద్ధాంత్‌ని కోరుకుంటూంది. కలలో కూడా అతని స్థానంలో సీతాకాంత్‌ని ఊహించలేదు.

ఇప్పుడేమిటి కర్తవ్యం? తను తిరస్కరిస్తే, భగ్న ప్రేమతో సీతాకాంత్ ఏదైనా అఘాయిత్యానికి తలపడడు కదా!

ఆ రాత్రంతా రకరకాల ఆలోచనలతో కంటికి కునుకు లేదామెకు. చివరకు, సీతాకాంత్‌ని కలిసి తన ఊహల్లో వున్న సిద్ధాంత్ గూర్చి తెలియజేసి, క్షమించమని కోరదామని నిర్ణయించుకుంది.

***

సిద్ధాంత్ అప్పుడే టపాలో వచ్చిన ఒక ఉత్తరాన్ని కుతూహలంగా చించి, ఆత్రంగా చదవసాగాడు. అందులో ఇలా వుంది:

**ప్రియ సిద్ధాంత్!**

ఈ వుత్తరం రాయకుండానే నువ్వు నన్ను వెతుక్కుని వచ్చి, పెళ్లి చేసుకుంటావనుకున్నాను. కాని, నీ మనస్సులో ఏముందో గాని అలా జరగలేదు. ఇప్పుడిప్పుడే తెలుస్తూంది – నువ్వు లేకుండా నేను మనలేనని, ఒక ప్రక్క కొలీగ్స్ కొందరు నాతో పెళ్లికి ప్రొపోజ్ చేస్తున్నారు. ఇంకో ప్రక్క ఇంట్లోవాళ్లు సంబంధాలు చూస్తున్నారు. ఎంతైనా నేను ఆడదాన్నే కదా! నీ మనస్సులో ఏముందో తెలియకుండా, నేను మా వాళ్లతో కరాకండీగా చెప్పలేను కదా! నువ్వు కూడా నన్ను ఇష్టపడుతున్నావనే ఆశిస్తాను. ఏసంగతీ వేగంగా తెలియజెయ్యి. నీకు ఓకే అయితే, వెంటనే మా వూరొచ్చి మా వాళ్లతో మాట్లాడు నన్ను నీ దాన్ని చేసుకో! నువ్వు ఇంకా తటపటాయిస్తే ఏం జరుగుతుందో నాకే తెలియదు.

ఇట్లు
నీ దాననని పించుకోవాలని
భువన.

***

గదంతా అగరొత్తుల సువాసనతో, సువాసనా ద్రవ్యాల పరిమళాలతో వేరే లోకంలా వుంది.

పూలతో అలంకరించిన మంచీమ్మద సిద్ధాంత్, లాల్చీ పైజమాలతో – బాసింపట్టు వేసుకుని కూర్చొని, దేవదూతలా వున్నాడు.

అంతలో చిరుసవ్వడి. తలెత్తి చూస్తే, మల్లెపువ్వులాంటి తెల్లటి చీరలో రంభలాగున్న భువన.

సిద్ధాంత్ నవ్వుతూ ఆమెను సమీపించాడు. కొద్దిగా వాలివున్న చుబుకాన్ని పైకెత్తుతూ, ''ఏం సిగ్గమ్మా! 'వస్తావా, చస్తావా!' అన్నట్టు ఒకే ఒక లేఖాస్త్రంతోనన్ను నీ కట్టుబానిసను చేసుకున్నావ్! అదిచదివి, ఆఘమేఘాల మీదొచ్చి నిన్నందుకున్నాను. ఇప్పుడు నీకు తృప్తేకదా!'' ముఖాన్ని దగ్గర చేస్తూ, చటుక్కున ఆమె అధరాల్ని అందుకున్నాడు. లేత తమలపాకుల్లా, తేనెలూరుతున్న అధరామృతాన్ని గ్రోలుతూ – ''అబ్బ! ఎంత తియ్యగా వున్నాయి భువనా నీ పెదవులు–'' అంటూ, ఆమె భుజాల చుట్టూ చేతులు చుట్టి, దగ్గరగా హత్తుకున్నాడు.

తన కలలరాజుని సమ్మోహనంగా చూస్తూ, అతని మెడచుట్టూ తన చేతులు పెనవేసి అతన్ని తనకేసి అదుముకుంది.

మెత్తగా, మృదువుగా హత్తుకున్న ఎత్తుల్ని ఇంకా తనకేసి అదుముకుంటూ – ''అయితే ఇది సిద్ధాంత్ మీద భువన విజయమన్నమాట–'' అంటూ ఆమెను గాఢాలింగనంలో పరవశింపజేశాడు.

*